గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్
ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 06-06-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-06-06 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-06-07 | 2023-06-08 | 2023-06-09 | 2023-06-10 | 2023-06-11 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 4.0 | 5.0 | 8.0 | 10.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 38.4 | 37.8 | 36.6 | 36.2 | 36.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 27.0 | 26.7 | 26.3 | 26.1 | 25.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 65 | 68 | 67 | 72 | 75 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 49 | 47 | 46 | 52 | 55 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 7 | 8 | 7 | 8 | 9 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 260 | 260 | 270 | 210 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 5 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లుల కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 36-39 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 26-27 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున నేల నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వరి నారు మడులు పోసుకొన్న రైతులు నారు పీకే వారం రోజుల ముందర కార్బోఫ్యురాన్ 3జి గుళికలు సెంటుకు 160 గ్రాముల చొప్పున వెదజల్లుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • బోర్లు, బావులు క్రింద వరి ప్రధాన పొలంలో నాట్లు చేపడుతున్న రైతులు ప్రతి రెండు మీటర్ల ఊడ్పుకు 20 సెం.మి. చొప్పున కాలిబాటలు వదిలి నాట్లు నాటుకోవాలి. • సిఫారసు చేసిన ఎరువులు మూడవ వంతు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు మొత్తాన్ని చివర దమ్ములో వేయాలి. • 30-35 రోజుల వయసు గల నారును కుదురు కు 2-3 మొక్కల చొప్పున పైపై నాట్లు వేయవలెను. • చదరపు మీటరుకు 33 మూలాలు ఉండేలా చూడాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ (లేక) టేబుకోనజోల్ 3 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • మార్కెట్లో అధిక ధర పలికే మామిడి రకాలలో కాయలకు సంచులు కట్టడం ద్వారా పండు ఈగ, టెంక పురుగు మరియు అధిక ఉష్ణోగ్రతల నుంచి కాపాడటమే కాక కాయలు మంచి రంగు తేరుటకు అవకాశం వుంది. |
| మిరప | • మిరపలో రసం పీల్చు పురుగులు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 మి.లీ. (లేక) స్పైనోసాడ్ 0.25 మి.లీ. (లేక) డైమిథోయేట్ 2 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో పిండి నల్లి ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణకు మలథియాన్ 2 మీ.లీ. /లీ. + శాండోవిట్ 1 మీ.లీ./లీ. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. |